క్లుప్తంగా

సివిల్స్ ర్యాంకర్‌ను అభినందించిన గుత్తా



హిమవంశీని అభినందిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : సివిల్స్‌లో 548 ర్యాంక్ సాధించిన నల్లగొండ పట్టణానికి చెందిన దామెర హిమవంశీని శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో హిమవంశీ తండ్రి డాక్టర్ దామెర యాదయ్య, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్‌గా రాములు



కట్టంగూర్ : రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌గా మండలంలోని చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండగోని రాములు నియామకమయ్యారు. ఈ మేరకు రాములుకు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 43వ రోజు శుక్రవారం కొనసాగాయి. దీక్షలో ఆ గ్రామానికి చెందిన రైతు సంఘం సభ్యులు కూర్చున్నారు. ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు పాల్గొన్నారు.

ఉదయ సముద్రంలో చెత్త తొలగింపు



చెత్తను తొలగిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ ఎన్జీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పానగల్లు ఉదయ సముద్రం ఒడ్డున ప్లాస్టిక్ వస్తువులు, చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, ఎన్‌సీసీ అధికారులు బ్రిజ మోహన్, విజయ్‌సింగ్, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ కదారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

మర్రిగూడ : గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని దామెరభీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. ఎస్‌డీఎఫ్ రూ.20లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, మునగాల నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాదయ్య, గొడ్డేటి నర్సింహ, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, రవిగౌడ్, రాములు, శ్రీకాంత్, పర్వతాలు, లింగయ్య, నరేష్, వెంకటయ్యలు పాల్గొన్నారు.

లక్ష్మీదేవమ్మ కల్యాణ మహోత్సవం ప్రారంభం



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లిలో గల శ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ–మారమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాగిచెడు జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలో మండపారాధన, హోమం, పంచామృతాభిషేకం నిర్వహించారు. బొడ్రాయి సప్తమ వార్షికోత్సవం సందర్భంగా అభిషేకాలు చేశారు.

బీజేపీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. గోలి మధుసూదన్‌రెడ్డి, ఓరుగంటి రాములు, వీరెల్లి చంద్రశేఖర్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, నూకల వెంకట్ నారాయణరెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఘనంగా తెలంగాణ ‘దశాబ్ది’ ఉత్సవాలు



నల్లగొండలో వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే కంచర్ల



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు



మునుగోడు : ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



నీలగిరి మున్సిపాలిటీలో వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ సైదిరెడ్డి, అధికారులు

నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, కాంతమ్మ, ఈఈ తిరుపతయ్య, నాగయ్య, ముజీబొద్దీన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్, వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మార్కెట్ చైర్మన్ పంకజ్‌యాదవ్, బోనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్జీ కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కటికం సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు శుక్రవారం తిప్పర్తిలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయంలో కృష్ణయ్య, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, డీటీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కనగల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను శుక్రవారం మండలవ్యాప్తంగా ఆయా గ్రామాలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఎస్‌ఐ నాగేష్, ఏఓ అమరేందర్‌గౌడ్, ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖరచారి, డాక్టర్ వరూధిని పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ అవతరణ వేడుకలను శుక్రవారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పన్నాలగూడెంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జాతీయ జెండా ఎగురవేశారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్‌నాయక్‌లు జెండా ఎగురవేశారు.

చిట్యాల : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను శుక్రవారం చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శివరాంరెడ్డి, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సునిత వెంకటేష్‌గౌడ్ జాతీయ పతాకాలు ఎగురవేశారు.

కట్టంగూర్ : మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, తహసీల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డి, పీహెచ్‌సీలో శ్వేత, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాజు, పీఏసీఎస్‌లో చైర్మన్ నూక సైదులు జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ అవతరణ వేడుకలను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఈజీఎస్ కార్యాలయంలో ఎంపీడీఓ యాదగిరి, నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ ఎదుట సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి గిరిప్రసాద్, ఈఓ నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేసి తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. వేడుకల్లో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్ , సింగిల్‌విండో చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, తహసీల్దారు మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, మండల వైద్యాధికారి అర్చన తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడులోని క్యాంపు కార్యాలయం ఎదుట ఆయన జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు, నారాయణపురం ఎంపీపీలు కర్నాటి స్వామి, ఉమాదేవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కర్నాటి స్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, సంఘమిత్ర కార్యాలయం వద్ద ఏపీఎం శ్రీదేవి, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ కవిత జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎంపీడీఓ ఎం. విజయ్ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఏపీఓ శ్రీనయ్య, సర్పంచ్ మిర్యాల వెంకన్న పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, నాంపల్లి సీఐ విఠల్‌రెడ్డి, ఏఓ స్పందన, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, వైద్యులు దీపక్, ఎస్‌ఐ కె.రంగారెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆందోజు శంకరాచారి ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పించారు.



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న వేముల వీరేశం



చండూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



శాలిగౌరారం తహసీల్దార్ కార్యాలయంలో..



కట్టంగూర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



నార్కట్‌పల్లి : ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



కేతేపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



చిట్యాల : జెండా ఎగురవేస్తున్న సీఐ శివరాంరెడ్డి



తిప్పర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..



కనగల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



మర్రిగూడ మండల కేంద్రంలో..



జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ కార్యాలయంలో..



గట్టుప్పల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

ముగిసిన శిక్షణ శిబిరం

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి హాకీ క్రీడా శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. శిక్షణ పొందిన చిన్నారులకు ఆ గ్రామ సర్పంచ్ మర్రి జలందర్‌రెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, ఎస్‌ఎంసీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, పంచాయతీ కార్యదర్శి గౌతమ్, ఎస్‌ఎంసీ చైర్మన్ ఏర్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు తగదు

నకిరేకల్ : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తప్పుడు ఆరోపణలు చేయడాన్ని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో నకిరేకల్ నియోజకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ సమావేశంలో కొండ జానయ్యగౌడ్, మురారిశెట్టి కృష్ణమూర్తి, చెవుగోని సైదులుగౌడ్, గుర్రం గణేశ్, నోముల కేశవరాజు, దైద పరమేషం, పల్లెబోయిన ఆంజనేయులు, బండమీది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన రామలింగం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం రామలింగం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.లక్షా 25 వేలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డె భూపాల్‌రెడ్డి, సర్పంచ్ కోమనబోయిన మల్లేషం, లక్ష్మణ్, యాదగిరి ఉన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని ఆరెగూడెంలో రూ. 20 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా రూ. 20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరేగూడెం గ్రామానికి బీటీ రోడ్డు వేయించే బాధ్యత తనదే అన్నారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మీ, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పూజర్ల ఆదిలక్ష్మీరాజు, ఎంపీటీసీ సందీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ధ్యేయం



నార్కట్‌పల్లి : సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, రూ.20 లక్షల నిధులతో ఆరోగ్య సబ్ సెంటర్ నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, చింత దేవకమ్మ, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఉప సర్పంచ్ చింత సుధాకర్, చింత ప్రమీల, స్వామి, సైదులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో పోలగోని వెంకన్న, కొరివి కృష్ణ, పోలగోని దుర్గయ్య, శంకర్, మురళి, నర్సిరెడ్డి, రాంరెడ్డి, రాములు, సువర్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మినగేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు చెనగాని జానయ్య, బంటు రవి, శ్రీధర్, రవీందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, మురళి ఉన్నారు.

సాయిమణికంఠ ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో శుక్రవారం 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వెంకటేశ్వరశర్మ, గురుస్వామి వంగూరి లక్ష్మయ్య, ఆలయ పూజారి సత్యనారాయణ శర్మలు అయ్యప్ప, సాయిబాబా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి హోమం, కలశాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, నవాభిషేకం, పుష్పార్చన, పడి పూజ, సాయిబాబా హారతి, ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్, ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్, ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పోగుల నర్సింహ, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, గాదగోని వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మల్లికార్జున్, అంతటి శ్రీను, వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి మనోహర్, పద్మ, మంజుల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం మొక్కల బ్రోచర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయిల్‌పాం మొక్కల పెంపుపై బోయినపల్లి జగన్‌మోహన్‌రావు రూపొందించిన బ్రోచర్‌ను శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, భగత్, హార్టికల్చర్ ఆఫీసర్ సంగీతలక్ష్మి, డీజీఎం యాదగిరి, పాషం రాంరెడ్డి, నర్ర రవీందర్‌రెడ్డి, శ్యామ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



నకిరేకల్ : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కొండేటి మల్లయ్య



మునుగోడు : సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నలగాటి ప్రసన్నరాజ్, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్‌రెడ్డి, పెండెం వెంకటయ్య, బొప్పని యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో కాంగ్రెస్ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి, సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు ముద్దం విజయ్, బొబ్బలి నర్సింహారెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, రశీద్, సర్వర్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు. నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, యువజన నాయకుడు వేదాసు శ్రీధర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కోట పుల్లయ్య, గుణగంటి రాజు, గుంగా జలేందర్‌రెడ్డి, కొత్తపల్లి సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

చిట్యాల : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చిట్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, ఎస్‌కే.ఇబ్రహీం, రెముడాల మధు, జంపాల వెంకన్న, చెర్కుపల్లి శ్రీశైలం, ముప్ప ముత్తిరెడ్డి, గాలి యాదగిరి, బోడ స్వామి, పోకల యేసురత్నం, ఏర్పుల స్వామి, ఎడ్ల మహాలింగం, గంగారవు గణేశ్, చొల్లేటి శ్రీకాంత్‌చారి పాల్గొన్నారు.

కట్టంగూర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కట్టంగూర్‌లో సోనియా గాంధీ ఫ్లెక్సీకి మండలంలోని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, కొంపెల్లి యాదయ్య, చెరుకు సైదులు, రెడ్డిపల్లి వీరస్వామి, లక్ష్మయ్య, చెరుకు రామన్న, రమేష్, లింగయ్య పాల్గొన్నారు.

కనగల్ : తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ప్రజలు రుణపడి ఉండాలని మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కనగల్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు నల్లగొండలో అమరవీరుల స్థూపం వద్ద వారు నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మునుగోడు : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, బొమ్మగోని అనిల్, కందుల సూర్యప్రకాష్ గౌడ్, జనగాం వెంకన్న గౌడ్, బొజ్జ మల్లయ్య, జక్కల మహేష్, బోయపల్లి శ్రీను, నిమ్మల స్వామి, మాదగోని నర్సింహ, కర్నాటి యాదయ్య, కుంభం చెన్నారెడ్డి, సైదులు, పగిళ్ల శ్రీను, యాదయ్య, దోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం, రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కట్టంగూర్‌లో..



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న దైద రవీందర్



చిట్యాల : పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కనగల్ : అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు